నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం మార్చి 20, 2025 www.navatelangana.com

'పది' పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

• ఎస్పీ డీ. జానకి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుంచి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని ఎస్పీ డీ.జానకి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12769 విద్యార్థు లకు 60 పరీక్షా కేంద్రా లలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపు లుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

సామాజిక సేవల్లో భాగస్వామ్యం

• ఇమ్రాన్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి మహ్మద్ ఇమ్రాన్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఇమ్రాన్ వెల్ఫేర్ సొసైటీ తమవంతు భాగస్వామ్యం అవుతున్నదని సొసైటీ ప్రతినిధి, కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ ఇమ్రాన్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇమ్రాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంస్థ కార్యాలయంలో బుధవారం నిరుపేద ముస్లింలకు నిత్యవసరాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరేళ్ల నుంచి ఇమ్రాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఇంటింటికీ వెళ్లి అవసరమైన వారికి ఆక్సిజన్ సిలిండర్ల సరఫరా చేయడంతోపాటు విరివిగా భోజన ప్యాకెట్ల పంపిణీ నిర్వహించడం జరిగిందన్నారు.కుట్టుమిషన్ల పంపిణీతో పాటు ఇతర సేవా కార్యక మాలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమలు నిర్వహి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ.అతహర్, ఫేరోజ్, మహమ్మద్ సమీర్, అస్రార్ అహ్మద్, మహ్మద్ జలాల్, ఎండి.హసన్, తబ్రేజ్ పాల్గొన్నారు.

బడ్జెట్లో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అసంఘటిత, స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించేటట్లుగా లేదని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. రాష్ట్రంలో ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం తదితర కార్మికులు గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికుల క్లైములు పరిష్కారం కావడం లేదని,. కనీస వేతనాల జీవోను సవరించి అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో కార్మికులను గాలికి వదిలేస్తే,. వీరి పాలనలో కూడా కార్మికుల సమస్యలపై స్పష్టత రావడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రకటించిన 6 గ్యారంటీలలో ఉచిత బస్ తప్పా మిగిలినవి అమలులో తీవ్ర లోపాలు ఉన్నాయని,. రైతుల రుణమాఫీ అరకొరగా జరుగుతుందని తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశాలు సమస్యల పరిష్కారం కోసం కాకుండా ఒకరిని మరొకరు దెప్పిపొడుచుకోవడానికి ఇచ్చిన ప్రాధాన్యత కార్మికుల, రైతుల, వ్యవసాయ కూలీల సమస్యలపై ఇవ్వలేదని, మరొకసారి వారి వాగ్దానాలు పరిశీలించి సరిచేసుకోవాలని కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మహబూబ్ నగర్ : కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని అపెక్స్ సెంట్రల్ హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినో త్సవంను నిర్వహించినట్లు కరెస్పాండెంట్ కె శివజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉన్నత అధికారులుగా విధులు నిర్వర్తించినట్లు ఆమె వెల్లడించారు. జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారిగా పాఠశాల కరస్పాండెంట్ గా తమ పాత్రను మంచిగా నిర్వహించారని తెలిపారు. మొత్తం 80 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒక్కరోజు తమ పాత్రను నిర్వర్తించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేఖరయ్య, వైస్ ప్రిన్సిపాల్ గా పర్వేజ్ అన్సారి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

తెలంగాణ భవిష్యత్‌ను మార్చే బడ్జెట్

• ఎమ్మెల్యే , పార్టీ అధ్యక్షులు జీఎంఆర్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ప్రతి సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తును పూర్తిగా మార్చేస్తుందని దేవరకద్ర శాసనసభ్యులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రజల ఆకాంక్షలు అంచనాలకు దగ్గరగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో వ్యవసాయానికి విద్య వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించామని తెలిపారు. బీఆర్ఎస్ లాగా మాది గారడీల బడ్జెట్ కాదని ప్రజల సంక్షేమానికి దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన గ్రామాన్ని తెలిపారు. రాజు యువ వికాస్ పథకం ద్వారా రాష్ట్రంలోని యువతకు ఆరు కోట్ల రూపాయలు కేటాయించి ఉపాధి కల్పించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. జిల్లాలోని పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అతి త్వరగా పూర్తిచేసి సే ప్రజలకు సాగు,తాగునీరు అందించే విధంగా కేటాయింపులు ఉన్నాయన్నారు. అనంతరం కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , ఉప్పల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మిథున్ రెడ్డి , ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీల అమలు గాలికి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025-26 సంవ త్సరం బడ్జెట్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు గాలికి వదిలేసే తీరుగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు బుధవారం ఆరో పించారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపులు నవమాత్రంగా ఉన్నాయి. విద్యకు7.6 శాతం, వైద్యా ఆరోగ్యానికి 4.1 శాతం మాత్రమే కేటా యించడం అంటే పేదప్రజలకు విద్య వైద్య రంగాలను దూరం చేయడమేనని, నీటి పారుదలకు 7.7 శాతం కేటాయించడం అన్యాయ మన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు సత్వరమే పూర్తిచేసే ఉద్దేశంగాని, ఉదండాపూర్ నిర్వాసితుల ఆదుకోవాలని ఉద్దేశంగానే ఈ పాలకులకు లేదన్నారు.. ఈ బడ్జెట్ కేటా యిం పులను బట్టి పాలకులకు ప్రజల పైన ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థ మవు తుందన్నారు.. విద్యా బడ్జెట్ చూస్తే పాలమూరు యూనివర్సిటీ సమస్యలు పరిష్కారమయ్యే అవకాశమే కనిపించడం లేదన్నారు. ఈ బడ్జెట్ పున పరిశీలన చేసి వెనుకబడిన ఉమ్మడి పాలమూరు జిల్లా విద్య అభివృద్ధికి, పాలమూరు యూనివర్సిటీకి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు గతంలో నిర్మాణ దశలో ఉన్న నీటి ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించాలని, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలనిసీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

మాదిగ ఉద్యమకారులకు ఘన సన్మానం

నవ తెలంగాణ - మిడ్జిల్

ఎస్సీ వర్గీకరణ సాధించాలి అనే లక్ష్యంతో 30 సంవత్సరాల నుండి అలపెరుగని పోరాటం చేసిన ఎంఆర్పీఎస్ నాయకులకు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, వాడ్యాల్ మాజీ సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం వాడ్యాల్ గేటు దగ్గర ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు టైగర్ జంగయ్య మాదిగ, బాలయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మంగలి నరసింహ, బొర్రా రవికుమార్ ముదిరాజ్, జంగయ్య, సాకలి రమేష్ పాల్గొన్నారు.

23న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ మహిళా సాంస్కృతిక సంస్థ పాలమూరు, ప్రమీల శక్తిపీఠం హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్, గైడ్స్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సాహిత్య సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ. జీ. శాంతారెడ్డి బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. అదే విధంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న మహిళలకు 'మహిళా శక్తి పురస్కారాలు' విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకొని ప్రముఖ సాహితీ వేత్తలకు ఉగాది పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ కవి డాక్టర్ బాలస్వామి రచించిన నమో శిల్పి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ప్రముఖ కవయిత్రి చుక్కాయపల్లి శ్రీదేవి సభకు అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్ రెడ్డి, ప్రముఖ పద్య కవులు డాక్టర్ సలవోలు నరసింహారెడ్డి, పొద్దుటూరి ఎల్లారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కవులు, రచయిత్రులు, సాహితీవేత్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

పాలమూరు ప్రాజెక్టులపై నీలినీడలు

- ప్రాజెక్టులకు కేటాయింపులు తక్కువ
- విద్య, వైద్యానికి కేటాయింపులు అంతంత మాత్రమే.
- ఆరోగ్యారంటీలకు హామీకరువు
- వెనుకబడిన పాలమూరుఅభివృద్ధికి ప్రత్యేక నిధులు ఏవి
- కేటాయింపులు సరే చిత్తశుద్ధితో అమలు చేయాలి
- వివిధ రాజకీయ పార్టీల నాయకులు

నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బుధవారం తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ పాలమూరు ప్రాజెక్టులపై నీలి నీడలు కమ్మేశాయి. కేటాయింపులను పరిశీలిస్తే పాలమూరు రంగారెడ్డితో పాటు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఎస్ఎల్బీసీ జూరాల కోయిల్ సాగర్ వంటి ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల నిర్వాహనకు కేటాయింపులు అత్యల్పంగా ఉన్నాయి. ముఖ్యంగా విద్య వైద్యానికి కేటాయింపులను పరిశీలిస్తే ఇక సామాన్యులు బడుగు బలహీన వర్గాల వారికి వైద్యం చదువు అందని ద్రాక్షగానే మిగిలి అవకాశాలు ఉన్నాయని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్లో కేటాయింపులు సరే కానీ చిత్తశుద్ధితో అమలు చేయాలని వారు కోరుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం బుధ వారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనబడటం లేదు. ముఖ్యంగా ప్రాజెక్టులు పాలమూరు యూనివర్సిటీకి నిధులు విద్య, వైద్యం తదితర వాటికి కేటాయించిన నిధులను పరిశీలిస్తే మనకు పేదల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ బడ్జెట్ ఏ మాత్రం ఉపయోగపడదని పార్టీలు ప్రజా సంఘాలు భావిస్తున్నాయి.

జనాభా ప్రకారం.. నిధులు కేటాయించలేదు.



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనల పేరుతో అనేక సర్వేలు చేసి శాసనసభలో రిజర్వేషన్లను ఆమోదించింది. ఎస్సీ బీసీలు ఎంతమంది ఉన్నారో తేల్చే శారు. జనాభాకు అనుకూలంగా నిధులు కేటాయించ కపోవడంతో ఈ వర్గా లపై వీరికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోంది. నీటి పారుదల శాఖకు 23, 373 కోట్లు కేటాయిస్తే అవి ఏ మూలకు సరిపోవు. ఎస్సీలకు 13 శాతం కేటాయించారు. బీసీలు 42 శాతం ఉన్నారని రాష్ట్ర ప్రభు త్వమే లెక్కలు చెప్పి ంది. మరిఆస్థాయిలో నిధులు కేటా యించక పోతే కులగణన చేసి ఏమి ప్రయో జనం. విద్య, వైద్యానికి అత్యల్పంగా కేటాయింపులు చేశారు. 6 గ్యారంటీ లు రైతు భరోసా రుణమాఫీతో పాటు పాలమూరు యూనివర్సిటీ ఉద్దండపూర్ భూ నిర్వాసితులకు సరైన నష్టపరిహారం వచ్చేలా బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

\- ఏ రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్.

బడ్జెట్లో పారదర్శకతను నిరూపించుకున్నాం ..



తెలంగాణ రాష్ట్ర శాసనసభలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పారదర్శ కంగా ఉంది. ముఖ్యంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా బడ్జెట్ ఉండడం స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ అంటేనే సంక్షేమం కాంగ్రెస్ అంటేనే పేదలకు భరోసా కాంగ్రెస్ అంటేనే ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేసేదని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపిస్తున్నారు. ఆయన టీం లో మేము పని చయడం ఆనందంగా ఉంది. మునుముందు ఎన్నికల్లో ఇవ్వని హామీలను అమలు చేస్తూ ప్రజలకు చేరువయ్యేలా ప్రయత్నిస్తాం.

\- కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్యే , నాగర్ కర్నూల్.

యువతకు పెద్దపీట..



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌ను స్వాగతిస్తున్నాం. ముఖ్యంగా స్కిల్ ఇండియా యంగ్ ఇండియాకు ప్రాధాన్యత ఇస్తూ భట్టి విక్రమార్క చేసిన ప్రసం గం యువతను ఉత్తేజపరిచేలా ఉంది. దేశం యావత్ దృష్టి సారించేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యువత ఉపాధి కోసం రాజీవ్ యువకిరణాలు తెచ్చి ఒకే దఫా 6000 కోట్లను కేటాయించడం స్వాగతిస్తున్నాం. మునుముందు యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని పథకాలు తీసుకురావాలి.

\- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టాస్క్ సీ ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

కేటాయింపులో పారదర్శకత ఉండాలి ..



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పారదర్శకంగా ఖర్చు చేయడానికి ప్రయత్నించాలి. ముఖ్యంగా గతంలోనే జీవో ఇచ్చి నిధులు విడుదల చేసిన కొడంగల్ -నారాయణపేట ఎత్తిపోతల పథ కం పనులు మొదలుపెట్టి పూర్తిచేయాలి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్లో నిధులు కేటాయించినట్టుగా లేదు. వ్యవసాయం, విద్య , వైద్యం, మహిళలుప్రాధాన్యత క్రమంలో నిధులను కేటా యించి ఖర్చు చేయాలి.

\- వెంకట్రామరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి,నారాయణపేట.

బడుగు, బలహీన వర్గాలకు ఊతమిచ్చే బడ్జెట్..



రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ బడుగు,బలహీన వర్గాలకు ఊతం ఇచ్చే విధంగా ఉంది. రుణమాఫీ రైతు భరోసా రాజీవ్ యువకి రణాలు అంబేద్కర్ భరోసా తదితర అనేక పథకాలు అమలు చేస్తున్నాం. ఈ బడ్జెట్లో చేస్తున్న సంక్షేమ పథకాల కనుకూలంగా నిధులు కేటాయించడం సంతోష కరంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉప యోగించుకొని ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అండగా ఉండాలని కోరారు.

\- యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ,మహబూబ్‌నగర్.

అంకెల గారడిగా మారింది..



రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌ను పరిశీలిస్తే కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ఒకవైపు రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసింది అని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి చెపుతున్నారు. బుధవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ మూడు లక్షల. కోట్లకు పైగా పెట్టారు. ఇది ఎలా సాధ్యం. కేటా యిం పులు చేసి ఊరుకుంటే సరిపోదు. ఈ సారైనా బేశ జాలకు పో కుండా నిధులు కేటాయించి ఖర్చు చేయాలి. ప్రాజెక్టులు విద్య, వైద్యంకు అధిక నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలి.

\- అభిలాష్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కొల్లాపూర్.

కార్మిక సంక్షేమానికి మొండిచేయి..



రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులు రైతులు కూలీలకు మొండిచేయి చూపింది. రూ.304965 కోట్లు కేటాయించినప్పటికీ ప్రాధా న్యత రంగాలకు బడ్జెట్ పెంచలేదు. వ్యవసాయ రంగానికి రూ. 24 వేల 439 కోట్ల కేటాయించడం భావ్యం కాదు. రుణమాఫీ ,భరోసా , ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథ కాలకు మంగళం పాడి నట్లే అనిపిస్తుంది. అంగన్వాడీలు, ఆశాలు సమయానికి మించి పని చేస్తున్నా కనీస వేతన చట్టం వీరికి అమలు చేయడం లేదు.

\- పుట్ట ఆంజనేయులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి.

ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం చెల్లించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరుబావులు మొత్తం ఇంకిపోయి వరిపంటలు పూర్తిగా ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ. 20వేలు అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల నాయకులు వీ. హనుమంతు, భగవంతుడు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్‌రూరల్ మండలంలోని కోడూరు, మాచన్ పల్లి గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. గత వర్షా కాలంలో భారీగా పడ్డ వర్షాల వల్ల రైతులు ఆశతో వేసవి పంటలు వస్తాయని అధికంగా పంటలు వేయడంతో తమ బోరు బాబులు మొత్తం అడుగంటిపోయినాయని, దీంతో వరి పంట చేతికి వచ్చే సమయంలో మార్చి నెలలో అత్యధికంగా ఎండలు కొట్టడంతో పంటలకు నీరు అందక ఎండిపోయాయని అన్నారు. అత్యధికంగా ఒక రైతు మూడు ఎకరాల పొలంలో వరి నాటు వేసు కుంటే పొట్ట కొచ్చే సమయంలో మొత్తం ఎండిపోవడంతో పశువులు మేయడానికి వదిలిపెట్టాడని అన్నారు. మాచనపల్లి గ్రామంలో దాదాపు 45 మంది రైతుల పొలాలు నీరందక ఎండిపోయాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే _ కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి రైతుల పొలాలను లిస్ట్ అవుట్ చేసుకోవాలని అన్నారు. మార్చ్ నెలలోనే విపరీతంగా ఎండలు కొట్టడంతో మరింత ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారని, అక్కడక్కడ అరకొరాగా నడుస్తున్న బోర్ బావులు కూడా అడుగంటి పోయే ప్రమాదం ఉందని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇప్పటివరకు 13 మీటర్ల లోతు భూగర్భ జలాలు ఇంకిపోయాయనివాతావరణ నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సీపీఐ (ఎం) మండల నాయకులు భగవంతు, కొన్నూరు దేవేందర్ రెడ్డి, దున్న ఖాదర్, బైండ్ల వెంకటయ్య, అనసూయ, గొల్ల మొగులయ్య, గుడిసె రాములు, బైండ్ల చంద్రయ్య, పంట పొలాలు ఎండిపోయిన రైతులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ,గ్రాట్యువిటీ, పెన్షన్ అమలు పరచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు . బుధవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో భారీ సభ నిర్వహించారు. ఈ సభకు సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి హాజరై ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ,గ్రాట్యువిటీ, పెన్షన్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఆశాల జీతాలకు ప్రత్యేక గ్రాంటు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు మద్దతుగా హాజరై ప్రసంగిస్తూ ఆశాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తగ్గించి, మోసం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని మోడీ తెచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతి రేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, కమరలి లు మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ స్పందించాలని, రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వస్తే రూ.18 000 కనీస వేతనం అమలు చేస్తామని పీఎఫ్ ,ఈఎస్ఐ , గ్రాట్యువిటీ ,పెన్షన్లు ఇస్తామని హామీలు ఇచ్చాడని, హామీని అమలు చేయ నందుకే ఆశాలు పోరాటాలు చేస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆశా వర్కర్లు ఎన్నో పోరాటాలు చేశారని, పోరాట దక్షిత కలిగిన ఆశావర్కర్లు ప్రభుత్వాల మెడలు వంచి సాధించు కోవాలని పిలుపునిచ్చారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న, ఆవాజ్ జిల్లా నాయకులు జహంగీర్ లు మాట్లాడుతూ ఆశాల పో రాటాలకు తమ సంఘాలు సంఘీభావం మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు .ఆశ యూనియన్ జిల్లా నాయకులు సావిత్రి ,పద్మ యాదమ్మ, హైమావతి తదితరులు మాట్లాడుతూ ఆశలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు పరచాలని, లేబర్ కోడస్ రద్దు చేయాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టులో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలని, కాంగ్రెస్ తన మేనిఫెస్టో పెట్టిన విధంగా కనీస వేతనాలు అమలు పరచాలని, రూ. 50 లక్షలు ఇన్సూరెన్స్ చేస్తామని వాగ్దానం అమలు చేయాలని, మట్టి ఖర్చులకు రూ.50,000 చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు చెల్లించాలని, పారితోషి కా లు రద్దుచేసి కనీస వేతనాలు నిర్ణయించాలని

ఆశావర్కర్లకు ప్రతి సంవ త్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వలని, ప్రసూతి సెలవులు కల్పిస్తూ జీవో జారీ చేయాలని, ఆశాలకు సంబంధం లేని పనులు చెప్పరాదని, పీఆర్సీ ఏరి యాస్ చెల్లించాలని, కాటన్ యూనిఫామ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా తెలంగాణ చౌరస్తా చేరుకొని భారీ నిరసన తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక మంలో రాధా, సౌజన్య, అనంతమ్మ, అమృత ,పద్మ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు ఉద్యమ గొంతుక మల్లు స్వరాజ్యం

• సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి కార్యవర్గ సభ్యులు కిల్లె గోపాల్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఉన్నతమైన కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు ఉద్యమ గొంతుకగా మల్లు స్వరాజ్యం నిలచిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కార్య వర్గ సభ్యులు కిల్లె గోపాల్ అన్నారు. బుధవారం. మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభను జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్యం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలుగా, యువతరానికి ఆదర్శ ప్రాయురాలు నిలబడ్డారని గుర్తు చేశారు. చిన్న వయసులోనే ఎర్ర జెండాను బట్టి గేరిల్ల శిక్షణ తీసుకొని సాయుధ పోరాటంలో రజాకార్ల గడగడలాడించిన ధీర వనిత గా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. భూమి భుక్తి వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటంలో ముందు భాగాన నిలిచి ఎన్నో గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు నిర్మించిన తల్లి స్వరాజ్యం,శత్రువుల కళుగొప్పి ఉద్యమాన్ని ముందుకు నడిపిన వ్యూహకర్త సొంతంగా పాటలల్లి మహిళలను ఉద్యమాల వైపు మళ్లించిన చైతన్య దీప్తి మహిళా సంఘం నేతగా ప్రజాప్రతినిధిగా నిత్యం ప్రజలతో మమేకమై ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి మల్లు స్వరాజ్యం అన్నారు. ఆమెకు ముగ్గురు పిల్లలు కుమారులు మల్లు గౌతమ్ రెడ్డి మల్లు నాగార్జున రెడ్డి కుమారులు కమ్యూనిజం బాటలో పయనిస్తు ఆమె కోడలు మల్లు లక్ష్మి సైతం సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకత్వంలో పనిచేస్తూ అదే బాటను అనుసరించారు. కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాలలో నిరంతరం ప్రజల పక్షాన ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి,జిల్లా కమిటీ సభ్యులు బి. చంద్రకాంత్, జి రాజ్ కుమార్, నాయకులు వరదగాలన్న, సురేష్, ఈశ్వర్, ఆంజనేయులు, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - బాలానగర్

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఎంతో కాలంగా వేచి చూస్తున్న 42శాతం రిజర్వేషన్ కల్పినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు బుధవారం బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ కూడా ఏ బీసీడీలు అవుతున్న దృశ్య ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మందకృష్ణ త్యాగం మరువలేనిది : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ - మిడ్జిల్

గత 30 సంవత్సరాలుగా ఎస్సీల వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేస్తూ అనేక అవమానాలు ఎదుర్కొంటూ మాదిగ జాతికి దక్కాల్సిన న్యాయమైన హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ త్యాగం మరువలేనిదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ అన్నారు. వర్గీకరణ సాధించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మాదిగ అమరవీరులను స్మరించుకొని, బాణసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఎస్సీలలో అనేక అసమానతలు గత డెబ్బై సంవత్సరాలుగా మాదిగలు అనేక ఇబ్బందులు పడుతూ దక్కాల్సిన వాటా దక్కకుండా అనేక సందర్భాల్లో తమ ఆవేదనను చెప్పుకోనికి సరైన నాయకుడు లేక చింతిస్తున్న సందర్భంలో 70 ఏళ్ల అన్యాయానికి 30 ఏళ్ల పోరాటం తోడై నేడు మూడు గ్రూపుల వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని తెలిపారు . మూడు అక్షరాల మాదిగ అనే పదానికి మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం చేసి తీరా వర్గీకరణ సాధించుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ వర్గీకరణ పూర్తిగా మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమేనని మాదిగ జాతి మన స్ఫూర్తిగా విశ్వసిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా మాదిగలకు దక్కాల్సిన వాటాను కుదించి మాలలకు న్యాయం చేకూర్చే విధంగా ఈ వర్గీకరణ చే యడం జరిగిందని, భవిష్యత్తులో తమ తప్పుని సరిదిద్దుకొని మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ కోటాను పెంచి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ టైగర్ జంగయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి శివ



మాదిగ, గణే ష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బరిగెల దానెల, బరిగెలా బా లయ్య, బరిగేలా బుచ్చయ్య,బరిగెలా, బొర్రా రవికుమార్ ,దేవయ్య, రాములు, బాలు,రాజేశ్వర్, పల్లె తిరుపతి, జహీర్, కావలి వెంకటయ్య,బరిగెల సురేష్, రవీంద్ర, భీమ్‌రాజ్ ప్రెస్,రాజు,వంశీ,భీమయ్య,మరుశురాం, రాజు, ధనరాజ్, అంజి, మల్లేష్, పుర్రు, నరసింహ, క్రాంతి, నరేష్, అంజి, నాగేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించాలి



నవతెలంగాణ-మదనపురం

అద్దెభవనాలలో ఉంటున్న అంగన్వాడిలకు స్వంత భవనాలను వెంటనే నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు డిమాండ్ చేశారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి, కొన్నూర్ పెద్ద తండాల్లో వెంకట్రాములు అధ్వర్యంలో ప్రజాసమస్యలపై సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు, మండల నాయకుడు చీర్ల ప్రసాద్ మాట్లాడుతూ దుప్పల్లి గ్రామంలో పశు వైద్యశాల లేదని, రెండు అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనంలో, మరొకటి ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతుందన్నారు. అధికారుల స్పందించి మూడు అంగన్‌వాడీ కేంద్రాలు, పశువైద్యశాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. అల్లిపురం బ్రిడ్జ్ వద్ద ఉన్న లిఫ్ట్ మోటార్ల ద్వారా దుప్పల్లి రైతుల భూములకు సాగు నీరందించాలన్నారు. అలాగే గ్రామంలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పల్లి గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

2

వనపర్తి

గురువారం | మార్చి 20, 2025 | www.navatelangana.com

ఉపాధిహామీ పనుల పరిశీలన

నవతెలంగాణ- వీపనగండ్ల



చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఎంపీడీవో రమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉదయం 7:30 లోపు పనులకు వచ్చి కొలతల ప్రకారం పనులు చేసి 11 గంటల వరకు పూర్తి చేయాలన్నారు. పనుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలీలకు వివరించారు. పనిచేసే కూలీల పేర్లు మాత్రమే మాస్టర్లో నమోదు చేయాలని లేనివారి పేర్లు మాస్టర్లో నమోదు చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు వసతులు కల్పించడంలో విఫలం

- తె.వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



కూలీల సమస్యలు తెలుసుకుంటున్న మేకల ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు, సీఐటీయూ మండల నాయకులు బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి కూలీలు మూడు వారాల నుంచి పనులు చేస్తున్నా ఇప్పటి వరకు ఫే స్లిప్పులు ఇవ్వలేదన్నారు. పని ప్రదేశాల్లో టెంటు సౌకర్యం కల్పించలేదని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచలేదన్నారు. కూలీలకు రోజు కూలి రూ. 600 చెల్లించాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీకి బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించాలని, ఉపాధి పనుల వద్ద వసతులు కల్పించని అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భూమిలేని పేదలకు 3 ఎకరాల భూమి ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఆంజనేయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

భూమిలేని పేదలకు ప్రభుత్వం3 ఎకరాల భూమి ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. చిన్నంబావి మండల లక్ష్మీపల్లి గ్రామంలో బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సెంటు భూమిలేని పేదలు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతం అధికారంలో ఉన్నప్పుడు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భూమిలేని పేదలందరికీ మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, గృహలక్ష్మి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

తండాలకు మిషన్ భగీరథ నీరందించాలి



తండావాసుల సమస్యలను తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం కొన్నూర్ పెద్ద తండాలో మిషన్ భగీరథ నీరు సరఫరా చేసేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని మండల సీపీఎం నాయకులు డిమాండ్ చేసింది. కొన్నూరు పెద్ద తండాని బుధవారం సీపీఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, మండల నాయకులు చీర్ల ప్రసాద్ కొన్నూర్ పెద్ద తండావాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోరు మోటార్లను మరమ్మతులు చేసి, పాత పైప్‌లైన్ రిపేర్ చేయాలన్నారు. కొన్నూరు పెద్ద తండాలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని, అదేవిధంగా తండావాసులకు తాగడానికి మంచినీళ్ల కూడా లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ తాండవాసులకు దాహం తీర్చాలని,పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మించాలన్నారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఎంఈఓ నరసింహా



వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-వీపనగండ్ల

ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఎంఈఓ నరసింహా పదో తరగతి విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కురుమయ్య, రాములు, అంబిక, రజిని, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కురుమూర్తి ఉపాధ్యాయులు సంతోష్ ,రోహిత్ , వెంకటేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ- వీపనగండ్ల



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎస్.వెంకటస్వామి అన్నారు. వైద్య ఖర్చుల కోసం మండల పరిధి లోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గోకారి పుల్లయ్యకు రూ. 38వేలు, చిన్న బాబు గౌడ్ రూ.25వేలు, కుమ్మరి జయేందర్ రూ.24వేలు, తొండ అంజికి రూ. 24వేలు సీఎం సహా నిధి నుంచి డబ్బులు మంజూరు కాగా బుధవారం వెంకటస్వామి గ్రామ నాయకులు బి.వెంకటస్వామి, సుధాకర్ రెడ్డితో కలిసి చెక్కులు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు కృషిచేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఆశావర్కర్ల కలెక్టరేట్ ముట్టడి

- కార్యాలయంలోకి వెళ్లకుండా అధికారులు అడ్డగింత
- బయటికి వచ్చి వినతిపత్రం తీసుకున్న కలెక్టర్
- ఆశాల డిమాండ్లను నెరవేర్చాలి

: యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

నవతెలంగాణ- వనపర్తి



కలెక్టరేట్ కార్యాలయం మేయిన్ గేటు వద్ద అధికారులు వెళ్లకుండా బైటాయించిన ఆశా కార్యకర్తలు

తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఉదయం ఏడు గంటలకే జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆశావర్కర్లు కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని ఐడిఓసిలోని కార్యాలయాలకు వెళ్లే అధికారులను అడ్డుకున్నారు. దీంతో పోలీసుల సర్ది చెప్పినా కలెక్టర్ బయటకు వచ్చేవరకు కదిలేది లేదని ఆశావర్కర్లు భీష్మించడంతో రావాలని పట్టుబట్టడంతో కలెక్టర్ ఆదర్శ్ సురభి మెయిన్ గేటు వద్దకు వచ్చారు. దీంతో ఆశా కార్యకర్తలు, నాయకులు వారి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతా మని, లిప్రెసి సర్వే డబ్బులు రేపే మీ అకౌంట్లో వేస్తానని, స్థానికంగా ఉండే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆశ వర్కర్లు అధికారులను కార్యాలయంలోకి వదిలారు.

ఆశాల డిమాండ్లను నెరవేర్చాలి

కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ ఆశాల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18వేలు ప్రకటించడంతో పాటు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు వర్తింపచేయాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని, ఆశ అధికారుల వేధింపులు ఆపాలన్నారు. పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పండగ, వారాంతపు సెలవులకు సర్క్యులర్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్లరాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ, జిల్లా కార్యదర్శి సునీత, జిల్లా కోశాధికారి భాగ్య, ఆశ వర్కర్స్ జిల్లా నాయ కులు గిరిజ, ఇందిరా ,సత్యమ్మ, శాంతమ్మ జ్యోతి, చిట్టెమ్మ రమాదేవి ,శారద ,వినీల, మహేశ్వరి ,శ్యామల, సీఐటీయూ జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా వరి ధాన్యం కొనుగోలు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

2024-25 రబీ సీజన్‌కు సంబంధించి రైతు ల నుంచి వరి ధాన్యం కొనుగోలు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్లో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లుతో కలిసి రబీసీజన్ వరి కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 రబీ సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నట్లు, అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనేది పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు, టార్పాలిన్‌ల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్ మేయింటైన్ చేయాలన్నారు. మార్చి 25 లోపు బరువు కొలిచే యంత్రాలు, తేమ కొలిచే మిషన్లు అందుబాటులోకి తేవాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా, ఏఈఓ లకు, ధాన్యం కొనుగోలు కేం ద్రాల ఇన్చార్జిలకు సన్న రకం ధాన్యాన్ని గుర్తించే విధానంపై ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వకుంటే ధాన్యం కేటాయించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డీఆర్డీఓ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీవిశ్వనాథ్, సివిల్ సప్లై డీఎం జగన్ , జిల్లా సహకార శాఖ అధికారి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లపై నివేదిక ఇవ్వండి

జిల్లాలో స్థానిక అవసరాలకు మేరకు ఇసుక వాడుకోవడానికి అందుబాటులో ఉన్న రీచ్‌ల నివేది క సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో స్థానిక అవసరాలకు మేరకు ఇసుక వాడుకోవడానికి అందుబాటులో ఉన్న రీచులను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నా రు. ఖిల్లాఘణపూర్ మండలం కమాలుద్దీన్ పూర్, పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి, మదనాపురం మండలం కరివెన, దుప్పల్లి, ఆత్మకూరు మండలంలోని వీరరాఘవపురం రీచ్‌లను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో ఫిల్టర్ ఇసుక దందా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా ఇసుక అవసరం ఉంటే మన ఇసుక వాహనం ద్వారానే బుక్ చేసుకోవాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మైనింగ్ అధికారి గోవిందరాజు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, సిసెక్షన్ సూపరింటెండెంట్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ఆర్థిక శాఖ మంత్రి అబద్ధాల చిట్టా

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి



ఆర్థికశాఖ మంత్రి భట్టివిక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధాల చిట్టా చదివారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ బడ్జెట్ ప్రసంగంలా లేదని.. రాజకీయ ప్రసంగంలా ఉందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని 15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారని పేర్కొన్నారు. దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చామని, నెరవేర్చడం మాకు కష్టం కాదని ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాటాడారన్నారు. ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని పేర్కొన్నారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది మూడో బడ్జెట్ అన్నారు. అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన ఇది అని పేర్కొన్నారు. రెండేళ్ల పాలన పూర్తి కాక ముందే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారన్నారు. 2050 తెలంగాణ రైజింగ్ ప్రణాళిక తయారు చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో విద్యారంగం, వైద్యరంగంలో మార్పులు, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి సదుపాయం మూలంగా పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది వాస్తవం కాదా అని నిలదీశారు. పదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టి చోద్యం చూస్తున్నది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. అద్భుతమైన మిషన్ భగీరథ పథకం అమలై ప్రజలు బిందెలు పట్టుకుని వెళ్లే పరిస్థి తి లేకుండా మార్చిన తెలంగాణలో మళ్లీ నీటి ఎద్దడితో బిందెలు పట్టుకుని వెళ్లే మంచినీటి కటకట దుస్థితి తెచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. పల్లెప్రగతితో పల్లెలు, పట్టణ ప్రగతితో కళకళలాడిన పల్లెలు, పట్టణాలు నేడు పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయని తెలిపారు. హరిత హారం మొక్కలకు నీళ్ల పోసే దిక్కు లేక ఎండిపోతున్నాయన్నారు. విశ్వవిద్యాలయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ఫ్యూ పరిస్థితి తీసుకువచ్చిందన్నారు. పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ, ఆశాలు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అన్ని వర్గాలను ఆశల పల్లకిలో ఊరేగించి అధం పాతాళానికి విసిరేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. రూ.2 లక్షల రుణ మాఫీ అని రైతులకు ఆశ చూపి మోసం చేశారన్నారు. ఎకరాకు ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా అని చెప్పి 15 నెలల పాలనలో రెండు సార్లు ఎగ్గొట్టి రూ.12 వేలకు కుదించి కూడా కనీసం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు మొదలే పెట్టలేదని, దానిని అమలు చేస్తున్నాం అని పచ్చి అబద్దాలు చెప్తున్నారన్నారు. కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి దాని ఊసెత్తడం లేదని విమర్శించారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ బోగస్ అని తేలిపోయిందన్నారు. అసలు రాష్ట్రంలో పంటల కొనుగోలు అన్నదే ప్రహసనంగా మారిందన్నారు. కాంగ్రెస్ 15 నెలల పాలన పాపం ఫలితంగా 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. విద్యా రంగంలో కాంగ్రెస్ 15 నెలల పాలన విధ్వంసం రేపిందన్నారు. గురుకుల పాఠశాలలలో 50 మందికి పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారని తెలిపారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయని పేర్కొన్నారు. కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని తెలిపారు. బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారన్నారు. ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన .. నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు అని పేర్కొన్నారు.

బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విజయ చందర్
- సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ -వనపర్తి రూరల్



ఆత్మకూరులో..

తెలంగాణ అసెంబ్లీలో ఇటీవల చేపట్టిన బీసీ ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత బిల్లుల ఆమోదం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ నాయకులు గంధం శరవంద అన్నారు. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చిత్ర పటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీ కరణ చట్టబద్ధత బిల్లులకు అసెంబ్లీ సాక్షిగా ఏకగ్రీ వంగా ఆమోదం తెలపడం చారిత్రాత్మకమన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ లో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు. ఎస్సీ నాయకులు గంధం శరవంద మా ట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు దళితుల దశాబ్దాల కలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చారన్నారు. వర్గీకరణ ఏ కులానికి వ్యతిరేకం కాదని కేవలం సామాజిక న్యాయం మాత్రమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ , మహిళ, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ , వికలాంగుల, మత్స్యకార, ఎన్ఎస్‌యుఐ నాయకులు, అన్ని వార్డుల అధ్యక్షులు, ఐఎన్‌టియుసి వర్క్స్ బోర్డ్ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వనపర్తిలో..

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు: మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నల్గొండ శ్రీనివాసులు, రాయచూరు పరమేష్, రహమతుల్లా, తులసి రాజుయాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కు ఘన నివాళులు



వర్ధంతి సభలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ -ఆత్మకూరు

మండల కేంద్రంలో శివాలయం దగ్గర సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ , పీడీఎస్‌యూ, పీవైఎల్, టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం భగత్‌సింగ్ వర్ధంతి సభ నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకులు ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ, సూర్యం, జిల్లా నాయకులు హనుమంతు, రాజు, రాజన్న అంజి, భాస్కర్ తదితరులు పాల్గొని భగత్‌సింగ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధనకోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమన్న, చింతలన్న, వెంకటయ్య చెన్నయ్య ప్రేమరత్నం, ఏసన్న,మురళి సత్యనారాయణ, విజయ్, రాజు, రాజన్న, కిరణ్ అమిర్, సత్యన్న మైను, తదితరులు పాల్గొన్నారు.

కవిత్వంతో లక్షలాది మంది ప్రభావితం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కవులు, కళాకారులతో లక్షలాదిమంది ప్రభావితం అవుతారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గోపాల్‌పేట్ మండలం బుద్దారం గ్రామంలో బుధవారం నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చిక్కొండ్ర రవి రచించిన "వీరనాగు"శతకం పుస్తకావిష్కర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వీరనాగు శతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కొండ్రా రవి చిన్న వయసులో గ్రామీణ ప్రజల జీవన విధానం సామాజిక అసమా నతలను, జీవకోటికి ప్రాణమైన నీళ్ళను సాహిత్యంగా తీసుకొని వీరనాగు శత కం రచించడం అభినందనీయం అని అన్నారు. చిన్ననాటి నుండి తాను పెరి గిన పరిస్థితులను గ్రామీణ ప్రజల కష్టాలను క్లుప్తంగా చూస్తూ ఒకనాడు వర్షం పై ఆధారపడే వ్యవసాయాన్ని చూసి చలించిపోయిన నేను అపర భగీరథ ప్రయత్నంతో కృష్ణ జలాలు తీసుకొచ్చిన వైనాన్ని రవి వివరించారని కొని యాడారు. వీరనాగు శతకం సామాజిక శతకంగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. సాధారణంగా ఆవిష్కరణలో సాధారణ స్థితిలో జరుగుతాయని, కానీ ఈరోజు తాను పుట్టిపెరిగిన గ్రామం ప్రజల మధ్యన ఆవిష్కరించడం అభి నందనీయం అని నిర్వహించిన నిర్వా హకులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో వనపట్ల సుబ్బయ్య, మాదిరే మల్లమ్మ డాక్టర్ శిఖామణి, డాక్టర్ కోటేశ్వర రావు, నాగవారం బాలరాం, రామ్మూర్తి, అమర్నాథ్, వహీద్ ఖాన్, విప్లవ్ పాల్గొన్నారు.



కవులు, కళాకారులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నిరంజన్‌రెడ్డి

గిరిజనుల సాగు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం మండలం మామిడిమడ శివారు సర్వే నెంబరు 339 లోని 463 ఎకరాల భూమిలో అక్కడి 8 తండాల ప్రజలు 70 ఏళ్లుగా సాగు చేస్తున్నారని వాటికి పట్టాలివ్వాలని ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన తండాల్లో పర్యటించిన అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 70 ఏండ్లుగా సాగు చేస్తున్న భూముల పట్టాల కోసం 150 గిరిజన కుటుంబాలు ఉద్యమం చేయడం చాలా బాధాకరమన్నారు. గతంలో నిరం జన్ రెడ్డి గెలిస్తే ఇస్తామని చెప్పి మాటా మార్చారని వనపర్తిలో ప్రభుత్వ కా ర్యాలయ పేరిట దశాబ్దాలుగా సాగు చేస్తున్న గిరిజన పొలాలను కొల్లగొట్టారని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్‌లో భూమి కోల్పోయిన రైతుకు వనపర్తి జిల్లాలో నష్టపరిహారం ఇప్పించి భూ కుంభకోణానికి పాల్పడ్డారని ఈ ఆధారా లను త్వరలోనే బయట పెడతానన్నారు. ఇప్పుడున్న మెఘా రెడ్డి గెలిచి 15 నెలలైనా గిరిజనుల సమస్యపై ఆలోచించే తీరిక లేదని రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై గిరిజనులు మోసం చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

'రాచాల'పై తప్పుడు ఆరోపణలు మానాలి

నవతెలంగాణ -మదనపురం

బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్‌పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు మానుకోవాలని మదనాపురం మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అవాస్తవాలు ప్రచారం చేసిన వారిపై ప్రతి మండల, జిల్లా కేంద్రాల పోలీస్ స్టేషన్లో కంప్లయింట్ చేయడంతో పాటు వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తామన్నారు. గత 15 ఏండ్లుగా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, బీసీల చైతన్యం కోసం అనేక ఉద్యమాలు చేస్తూ,అక్రమ కేసులు ఎదుర్కొంటూ వారికి న్యాయం చేసే విధంగా పోరాడుతున్న యుగంధర్ గౌడ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | మార్చి 20, 2025 | www.navatelangana.com

యువతను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్ : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ శాసనసభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతను విస్మరించిందని డీవైఎఫ్ఐ నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర వర ప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న యూత్ డిక్లరేషన్‌లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్, నిరుద్యోగ భృతి, యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ ఈ బడ్జెట్‌లోనైనా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు రూ.4వేల నిరుద్యోగ భృతికి నిధులు కేటాయిస్తారేమోనని ఆశలు పెట్టుకున్నారు. కానీ బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా కూడా ఎన్నికల్లో ప్రధాన డిమాండ్‌గా ఉన్న నిరుద్యోగ భృతి పదమే ఊసెత్తకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. పేరుకు మాత్రమే జాబ్ కేలండర్ ప్రకటించి షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ వెయ్యడం లేదన్నారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కేవలం 57వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటుందన్నారు. స్వయం ఉపాధి రుణాలు రూ.6వేల కోట్ల కేటాయిస్తున్నామని చెప్పి అది కూడా 5 లక్షల మంది వరకే ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత సుమారు 35 లక్షల మంది ఉన్నారు. రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులో పేరు ఉంటేనే అర్హులని చెప్పడం సరైనది కాదన్నారు. గత పదేళ్లగా రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులు పడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు మంజూరు చేయలేదు. రేషన్ కార్డు లింక్ పెట్టకుండా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు అందరికీ వర్తింపచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ఉపాధిరంగానికి కేవలం 900 కోట్లు కేటాయించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకై రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ రేటును దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటనలకు ఇస్తున్న ప్రియారిటీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అదేవిధంగా క్రీడా రంగానికి కేవలం 465 కోట్ల నిధులు సరిపోవన్నారు. ప్రతి గ్రామంలో మండల నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తామని చెప్పినా ప్రభుత్వం బడ్జెట్‌లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయకపోవడం క్రీడాకారులను విస్మరించిందన్నారు. యూత్ డిక్లరేషన్ హామీల ప్రస్తావనే లేకుండా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రకటనలకు పరిమితమవుతున్నది. కాబట్టి యువతను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా రేపు జిల్లా వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే కోలుకోవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- వంగూరు

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి ఐదు రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైదరాబాద్ లోని బంజారాహిల్స్ స్టార్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా విషయం తెలుసుకొని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు యాదగిరిరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం సేవలందిస్తూ ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో పురుగుల యాదయ్య చంద్రయ్య హరినాథ్, నరేందర్ గౌడ్, పాండయ్య రవి, నరసింహ, రఫీ, వినోద్, జావేద్, కృష్ణ, సత్తి తదితరులున్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల విద్యాధికారి చంద్రశేఖర్ బుధవారం పలు గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. రాయిచెడు, గువ్వలోనిపల్లి, పెనిమెల్ల, లతీపూర్ పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించి విద్యార్థులా విద్య ప్రమాణాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు సకాలంలో విధులు నిర్వహించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.

ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ, వీడిపోమంటూ స్టూడెంట్ నంబర్ వన్ సినిమా తరహాలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ఉప్పునుంతల మండలం పెనిమిల్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు నర్సింహ్మ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులు పాఠశాలతో ఉన్న సాన్నిహిత్యాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత స్థానాలలో ఉంటామని, పాఠశాల పేరును నిలబెడతామని తెలిపారు. మిగతా తరగతుల విద్యార్థులు వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరించటం వలన సమవేశం అంతా గంభీర వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలను వెల్లడించారు. పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇస్తూ, విద్యార్థులంతా పరీక్షలు బాగా రాసి పాస్ కావాలని 10/10 జీపీఏ సాధించాలని విద్యార్థులను కోరారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం



మహబూబ్‌నగర్ డెస్క్ : కోడేరు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నూతన సీసీ రోడ్ల పనులను మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు సహకారంతో బీసీ కాలనీలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో 10లక్షలు ప్రత్యేకంగా మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, పోదేండ్ల సురేష్ యాదవ్, చామంతి రాజు, ఆదిరాజు, పోదేండ్ల జగన్మోహన్, కొమ్మ కురుమయ్య యాదవ్, సొప్పరి పెద్ద బాలపీరు, వట్టెల వీరస్వామి, వట్టెల శివయ్య, బండారి విష్ణు, మేడిమాకుల గణేష్, అల్లిస్వామి తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రానికి చెందిన నకినముని పుల్లయ్య(75) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వేనపల్లి గణేష్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేసి వారి కుటుంబానికి భరోసా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లా గౌడ్, మురళి గౌడ్, రాఘవేందర్, మధు, రమేష్, సత్తి తదితరులున్నారు.

నేడు తైబజార్ వేలం పాటలు

- గ్రామపంచాయతీ సెక్రటరీ నాగ శేషయ్య

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు తైబజార్ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ సెక్రెటరీ నాగ శేషయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనేవారు నియమనిబంధనలు పాటించాలని తైబజార్ వేలంపాటకు రూ.10వేలు, మేకలు, గొర్రెల సంతకు రూ.10వేలు, గ్రామ షెటర్లకు రూ.10వేలు, మరుగుదొడ్డికి రూ.10వేలు డిపాజిట్ చేసి ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మూడవరోజు రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ఇళ్ల స్థలాల భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఉద్దేశించి సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత 20ఏళ్ల క్రితం మంకాలమ్మ మిట్టలో 13 ఎకరాల 39 గంటల భూమిని పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాలకులు మారిన పేదలకు మాత్రం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అనేకమంది పేదలు ఇళ్ల స్థలాలు లేక ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనం కొనసాగిస్తూ చాలా దుర్భరంగా జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం స్పందించి పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్, ఎస్.హనుమంతు, తిమ్మస్వామి, ఎల్లగౌడ్, శ్రీనివాస్, గోపాల్, వెంకటస్వామి, గోవిందమ్మ, లక్ష్మి ఖాదర్ బి, బాలస్వామి, గుండమ్మ, అనంతమ్మ, శ్రీరాములు, నాగమ్మ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపై బెదిరింపులు మానుకోవాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధం పర్వతాలు
- పెండింగ్‌లో ఉన్న లెప్రసీ. పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలి
- కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆశా వర్కర్లు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆశా వర్కర్లపై బెదిరింపులు మానుకోవాలని, పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలీయో డబ్బులు వెంటనే చెల్లించాలని నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆశ వర్కర్లు నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఫిక్స్ వేతనం అమలు చేస్తున్నప్పుడు మన రాష్ట్రంలో ఎందుకు అమలు చేయరని అదేవిధంగా పక్క రాష్ట్రంలో ఆశ వర్కర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.1,50,000 నిర్ణయించారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆశ వర్కర్ల గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. గతంలో సర్వే చేసిన లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చేసిన సర్వేల పైసలు ఇవ్వకుంటే ఇప్పుడు చేయాల్సిన లెప్రసీ సర్వేచేయమని చెప్పడం బెదిరింపులకు పాల్పడడం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు ఇస్తుంటే వాటిని తీసుకోకుండా తక్కువ చేసి చూస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా 10లక్షల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు. గత 30ఏళ్ల నుంచి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, గత 20ఏళ్ల నుంచి ఆశలు ఎన్‌హెచ్ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారు.కరోనా లాంటి మహమ్మారి కాలంలో కూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది.

అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికీ గుర్తించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించి, లెప్రసీ సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేయాలని సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన హామీల అమలు చేయకపో తే 24వ తేదీన ఛలో కమిషనరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తా మని ఆయన ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ ఉపాధ్యక్షురాలు స్వప్న, శ్రీదేవి, వసుంధర, శివ లీల, శకుంతల, మాణిక్యమ్మ, మమత, సువర్ణ, గౌరమ్మ, లక్ష్మి, జయశ్రీ, శోభ, అమీనా, శ్రీదేవి, చంద్రకళ, శివమ్మ వెంకటమ్మ అలివేల, భారతి, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు అన్నారు. బుధవారం బిజినేయపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ భావితరాల ప్రధాని, రాహుల్ గాంధీ, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర, పాదయాత్ర చేపట్టి, ఆ పాదయాత్రలో, ప్రజల వద్దకు వచ్చి ప్రజలకు ఏ ఇబ్బందులున్నాయని తెలుసుకుని, ఆ పాదయాత్రలో బీసీ రిజర్వేషన్ పెంపు డిక్లరేషన్ ప్రకటించారు. అందులో భాగంగానే నిన్న అసెంబ్లీలో 42శాతం బీసీల రిజర్వేషన్ పెంచి బిల్లు పాస్ చేశారు. దానివల్ల స్థానిక సంస్థల్లో, విద్యా, ఉపాధి అవకాశాలు ఎక్కువ దక్కే విధంగా చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాట ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో, ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ చేశారు. కాంగ్రెస్ స్వతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ, నిన్న బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ తెచ్చిన పార్టీ, కావున బీసీలు, బీసీ రిజర్వేషన్ పెంచి బీసీ కోట కల్పించినందుకు, ఎస్సీలు, ఎస్సీ వర్గీకరణ ప్రకటించినందుకు, గ్రామ గ్రామాన, కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు తెలియజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్య నాయక్, కాంగ్రెస్ సీనియర్ మ్యాతరి సత్యం, శాసని కృష్ణయ్య, గుమ్మకొండ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యం : ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బీసీ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాటిని అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి రాహుల్ గాంధీ మాటను నిలబెట్టారని, ప్రజా పాలన అంటే ఇదేనని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ, యువ నాయకులు దండు నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు రాజా నర్సింహ, జూపల్లి కృష్ణా రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అప్పులో ఉన్న ప్రజా పాలన పేరుతో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ప్రజల మనలను పొందుతున్నారని, అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బి.శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య ఎంపీటీసీలు డి.రవికుమార్, బాలు నాయక్, చిన్నపరావుపల్లి వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ సర్పంచులు ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పగడాల చిన్నయ్య, వెంకటస్వామి, రామ్ లాల్ నాయక్, మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ సల్వాది వెంకటయ్య, ఉప సర్పంచ్‌లు మేకల మల్లేష్, మల్లేష్ యాదవ్, కవి గాయకులు గాదరి చంద్రశేఖర్, మహేష్, ఎల్లయ్య, జంగం పెద్ద నాగరాజు, ఎం.శంకర్ ఇరుగదిండ్ల మల్లేష్, రవీందర్ రెడ్డి, బొల్లె ఈశ్వరయ్య, పుట్ట రాములు, నరేంద్ర చారి, కొల్లే ఈశ్వర్, రాజు, రవి, అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్స్, నాయకులు పాల్గొన్నారు.



నేషనల్ కరాటే ఛాంపియన్‌లో పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూరు పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకులాల బాలికలు హైదరాబాద్‌లో జరిగిన జీఆర్ మెమోరియల్ 3వ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో హైదరాబాద్ పాఠశాలలోని ఇతర విద్యార్థులతో పోటీపడి అద్భుతంగా ప్రదర్శన సృష్టించి ఉప్పునుంతల గురుకులానికి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చినట్లు బుధవారం గురుకుల ప్రిన్సిపాల్ ఆర్.యామిని తెలిపారు. వీరే స్వర్ణ ప్రతిభాలు.. ఎస్.బిందు 8వ తరగతి మూడు రౌండ్ల ఫైట్‌లో కుమిటే (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానంలో బంగారు పతకం, డి.లావణ్య 7వ తరగతి కూడా కుమిటే (ఫైట్) మూడు రౌండ్ల ఫైట్, (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానం బంగారు పతకం, సి.రాణి 8వ తరగతి ఉన్నత (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానం బంగారు పతకం, ఎస్.శివాని 8వ తరగతి (ఫైట్ స్కిల్స్)లో 1 ఫ్లేస్ బంగారు పథకం, ఎస్.నందిని 8వ తరగతి (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానం బంగారు పతకం, జి.వర్షిత 8వ తరగతి (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానం బంగారు పతకం, టి.నాగవైష్ణవి 7వ తరగతి (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానం బంగారు పతకం, టి.అరిష 8వ తరగతి (ఫైట్ స్కిల్స్)లో 1వ స్థానం బంగారు పతకం, జి.సాక్షిక 7వ తరగతి ఖాతాల 1వ స్థానం బంగారు పతకం, కె.శ్వేత 7వ తరగతి 1వ స్థానం బంగారు పతకం సాధించారు. కాంస్యం ఒకటి ఎ.జ్యోష్న 8వ తరగతి మంచి ప్రదర్శనలో 2వ స్థానం కాంస్య పతకం పొందింది.

సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో అక్రమాలు



నవతెలంగాణ -చారకొండ

మండల పరిధిలో సిరిసనగండ్ల గ్రామంలోని రెండో భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అక్రమాలు జరుగుతున్నట్లు సరిరామ్ నాయక్ ఆరోపించారు. సరిరామ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలలో కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర, ప్రసాదం, కొబ్బరిచిప్పలు, తలా నీలాలు కోసం టెండర్లు నిర్వహించేవారు. ఈసారి టెండర్ కోసం డిపాజిట్ చేసిన డబ్బులని కారణం లేకుండా రద్దు చేసి డబ్బులను వెనుకకు తిరిగి ఇచ్చేశారు. వేలం ఎందుకు రద్దు చేశారని అడగగా మాకు వేలంపై సర్వహక్కులు ఉన్నాయని అధికారులు తెలిపారు. వేలం దగ్గరికి రావడానికి మీకు ఎవరు అనుమతి ఇచ్చారని నిలదీశారు. ఆలయ చైర్మన్ లేని సమయంలో ఈవో ఆంజనేయులు, అర్చకులు వాళ్లకు నచ్చిన రీతిలో వేలం రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బ్రహ్మోత్సవాల సమయంలో సరైన సదుపాయాలు కల్పించడం లేదు. తాగునీటి వసతి మరుగుదొడ్లు వసతిలో ఇలాంటి అభివృద్ధి చెందలేదని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కాను సదుపాయాలు తగ్గిపోతున్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో చిన్న చిన్న దుకాణదారుల దగ్గర అక్రమ వసూలు చేస్తున్నారు. బ్రహ్మోత్సవాల ప్రతి విషయంలో అడ్డుపడుతున్నారని చారకొండ ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేనావత్ హనుమంత్, జుమ్లాల్, వేప్, రవి, శంకర్, కుమార్, లక్ష్మణ్, పవన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఆలయ ఈఓ ఆంజనేయులు..

ప్రతిసారి కొబ్బరికాయ వేలం ముగ్గురు డిపాజిట్ చేసేవారు ఈసారి ఇద్దరే డిపాజిట్ దారులు వచ్చినందువలన, కొబ్బరి చిప్పలకు వేలం వెయ్యకుండానే అధికారుల అనుమతితోనే రద్దుచేశామని తెలిపారు. ఇందులో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా బ్రహ్మోత్సవాల వేలం త్వరలోనే ఉంటుందని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ రాస్తారోకో..!



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ఆస్పత్రి సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన శ్యామల కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగారు. రాస్తారోకో చేస్తున్నవారికి బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం) నాయకులు మద్దతు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం అయిన తర్వాత రక్తస్రావం అధికమై బాధితురాలు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని మృతురాలి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలంటే నినాదాలు చేశారు. మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు, బీజేపీ నాయకులు దుర్గాప్రసాద్, శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు విజయ్ గౌడ్ ధర్నాకు మద్దతు తెలిపారు. మూడు గంటల పాటు ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించడంతో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో మాట్లాడారు. మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేశారు. ధర్నా సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి పరిస్థితిని సమీక్షించారు.

బడ్జెట్‌లో బీసీలకు తగినన్ని విధులు ఇవ్వలేదు

- బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు



నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో బీసీలకు తగినన్ని నిధులు కేటాయించకుండా మళ్లీ వివక్ష చూపించారని బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి పుట్టోజు రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.3 లక్షల 4 వేల 961 కోట్ల బడ్జెట్‌లో 56శాతం ఉన్న బీసీలకు కేవలం రూ.11వేల 405 కోట్లు (3.73శాతం) కేటాయించడం పట్ల బీసీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించి బీసీలకు న్యాయం చేయాలని రమేష్ బాబు కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. జనాభా దామాషా ప్రకారంగా నిధులు కేటాయిస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై రేవంత్ రెడ్డి మరోసారి సమీక్ష చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

- డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మూడు దశాబ్దలుగా తెలుగు రాష్ట్రాలకు చెందిన 59 ఎస్సీ ఉపకులాల ప్రజలు చేసిన పోరాటాలకు, ఎదురు చూపులకు, కాంగ్రెస్ అది నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చి మాట మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో, అన్ని పార్టీలను ఒప్పించి ఏకగ్రీవంగా ఆమోదం పొందేలా చేసిన ముఖ్యమంత్రికి అడ్వకేట్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కొయ్యల శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మాదిగ సమాజం నుంచి ధన్యవాదాలు తెలిపారు. ఇకపై అన్ని ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, విద్యా, అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఉంటాయన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-కల్వకుర్తి

మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామానికి చెందిన ఎండీ.గోరి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ రాకేష్ కుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా రూ.2లక్షలు మంజూరు చేయించారు. బుధవారం ఎల్ఓసీ చెక్కును హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు మైసిగండి శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట నర్సింహ, గ్రామస్థులు భూపాల్ రెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

'సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు కొండం అండ'



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉంటుందని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ యువ నాయకులు దండు నరసింహ అన్నారు. మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన మూడవత్ మత్రికి రూ.35వేలు, లింగాల స్వాతి రూ.16వేల చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు మెరుగైన చికిత్స నిమిత్తం మంజూరు చేయించాగా అట్టి చెక్కులను బుధవారం మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ యువ నాయకుడు దండు నరసింహ, గ్రామ మాజీ ఎంపీటీసీలు భద్ర నాయక్, దేవేందర్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లక్ష్మణ్, పార్టీ సీనియర్ నాయకులు గోపాల్, నర్సింహ, రవినాయక్, మహేష్, జనంపేట రాజు, సురేష్, శివ శంకర్ గౌడ్, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ శశికళ శివశంకర్, కాంగ్రెస్ నాయకులు బ్యాగరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహబూబ్‌నగర్ డెస్క్ : బిజినేపల్లి మండలంలోని కారు కొండ గ్రామంలో కాంగ్రెస్ సీని యర్ కార్యకర్త చిన్న రాములు అనారోగ్యంతో మరణించారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచికుల్ల రాజేష్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.5వేలు స్థానిక ఎంపీటీసీ మిద్ది మల్లేష్ ఆధ్వర్యంలో అందజేసి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి పార్టీ పరంగా మీ కుటుంబానికి ఎల్లవేళలా తోడ్పాటు ఉంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రశ్నించే గొంతు నొక్కేయడం సరికాదు'

తెలకపల్లి : ఓయూ యూనివర్సిటీలో ప్రశ్నించేతత్వాన్ని గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సరికాదని జిల్లా స్వేరో నాయకులు ఆర్.శివశంకర్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలు ర్యాలీలు నిషేధమంటూ ఇచ్చిన సర్క్యులర్ పై స్వేరోస్ నాయకులు తప్పుబట్టారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించడంలో ఓయూ విద్యార్థుల పాత్ర చాలా కీలకమైందని, ఆనాడు నిరసనలు ధర్నాలు చేయబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాంటి ఉస్మానియా యూనివర్సిటీ గడ్డపై కొత్త సర్క్యులర్‌ని తీసుకొచ్చి కొత్త ఆంక్షలు పెట్టడం సరైంది కాదన్నారు. విద్యార్థులను కట్టడి చేసి అన్యాయంపై గలమెత్తనివ్వకుండా గొంతు నొక్కి ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ సంపత్ కుమార్, మిద్దె ధర్మరాజ్, కొమ్ము రమేష్, మంతటి రాము, దార్ల కాశన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
నారాయణపేట
గురువారం | మార్చి 20. 2025 | www.navatelangana.com

కార్మికులకు రు.10 వేల వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ - నారాయణపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పదివేల రూపాయలు వేతనం అందివ్వాలని సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్రామారెడ్డి, బలరాం డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర నిర్వహించిన ధర్నాకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రసంగించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కోడి గుడ్లకు సపరేట్ బడ్జెట్ కేటాయించాలని, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం ధర్నా శిబిరాన్ని దగ్గరికి వచ్చిన డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు ఆరోగ్య చెకప్ నిర్వహించారు

నవ తెలంగాణ - ఊట్కూర్



మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్.సంతోషి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య చెకప్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఎండ తీవ్రత గురించి, చిన్నచిన్న రుగ్మతల నుంచి నివారించుకోవడానికి, హ్యాండ్ వాష్ గురించి విద్యా ఆరోగ్య అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి విజయ్ కుమార్, పర్యవేక్షకులు నరసింహులు, హాస్టల్ వార్డెన్ జగదీష్ రెడ్డి విద్యార్థులున్నారు.

రోడ్డును కమ్మేస్తున్న కంపచెట్లు

నవతెలంగాణ - క్రిష్ణా



తంగడిగి చెరువు కట్టపై ఇరువైపుల పెరిగిన కంప చెట్లు తరచూ ప్రమాదాలు . తంగడిగి చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు ప్రమాదకరంగా మారాయి. చెరువుకట్టపై నుంచి బైక్‌లు, ఆటోలపై కుసుమూర్తి, అయినాపూర్ గ్రామాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో చెరువు కట్టకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి.ఈ దారి గుండా పోయే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. ముళ్ల పొదలు రోడ్డుకు ఇరువైపులా బాగా పెరిగిపోయాయి, పెరిగిన ముళ్లపొదలను తొలగించకపోవడంతో రహదారిని మూసేస్తున్నాయి. అలాగే ముళ్లపొదలు రోడ్డు అడ్డంగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపిం చకపోవడంతో పాటు రెండు వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎదురుగా వచ్చే వాహనం వెళ్లేందుకు ప్రయత్నం చేస్తే ముళ్ల కంప గీరుకుపోయి ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. ఎదురుగా కారువచ్చినా దారి ఇవ్వలేని పరిస్థి తులు ఉండడంతో ఒక్కోసారి వాహనదారులు గొడవలకు దిగుతున్నారు. పెద్ద ప్రమాదాలు జరగక మునుపే అధికారులు స్పందించి వెంటనే తంగడిగి రహదారుల్లో ముళ్లపొదలను తొలగించాలని మండల ప్రజలు కోరతున్నారు.

ఎండాకాలంలో జాగ్రత్తగా ఉండాలి : డా.సంతోషి

నవ తెలంగాణ - ఊట్కూర్



ఎండాకాలంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రభుత్వ వైద్య అధికారి సంతోష్ అన్నారు బుధవారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బ ఎండ వేడిమి వల్ల వచ్చే రుగ్మతలపై మండల టాస్క్ ఫోర్సు సమావేశమును వైద్యాధికారి డాక్టర్ సంతోషి అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్, తహసీల్దార్ చింతరవి, ఇన్చార్జి ఎంఈఓ రామచంద్రాచారి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా డాక్టర్ సంతోషి మాట్లాడుతూ ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మండల స్థాయిలో అన్ని గ్రామ పంచాయతీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను నిల్వ ఉంచడం జరుగుతున్నదని ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్లి ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురిం చి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో వడదెబ్బ కు గురికావడం అలాగే విరోచనాలకు గురికావడం జరుగుతుంది. కాబట్టి నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అన్ని గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం.ఎంపీడీవో ధనంజయ గౌడ్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి ఎవరికైనా ఎండ వేడిమి వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలను గుర్తించి చికిత్స అందించుటట్లు ప్రణాళిక రూపొం దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ కుమార్ ఆరోగ్య పరిరక్షకులు నర్సింలున్నారు.

వడదెబ్బ నివారణకై కళా ప్రదర్శన



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాను సారం డీపీఆర్ఓ రషీద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని తిరుమలాపూర్, ముస్తాపేట్ గ్రామాలలో వడదెబ్బ నివారణకై, అక్షరాస్యతపై ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. కళాకారులు పల్లె జానపదాల ద్వారా వడదెబ్బ వల్ల మెదడుకు వాపు వస్తుందని కిడ్నీలు ఊపిరితిత్తులు కాలేయం వాడి పోతుందని తద్వారా గుండెకు రక్తం సరఫరా కాక మూర్ఛ వచ్చి పడి పోతారని తద్వారా అవయవాలు ఆడక నిరసించి పోతారని అందుకోసం ప్రతి ఒక్కరూ నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు గంటగంటకు మంచినీళ్లు దాహమేయక పోయిన తాగాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కో-ఆర్డినేటర్ తిరుపతి నాయక్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, రాధా, జ్యోతి, సుగుణ, జమీర్, హజార్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

- వర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

నవ తెలంగాణ - ఊట్కూర్



వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారుల ఆదేశం వరకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం చలివేంద్రాన్ని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు ప్రజలకు గ్లాసులలో తాగునీరు అందించి ప్రారంభం చేశారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో చలివేంద్రాన్ని ప్రారంభం చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని 23 గ్రామ పంచాయ తీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చాయని ఆదేశాల వరకు అన్ని గ్రామ పంచాయతీలలో చలి వేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు, కార్యాలయం సిబ్బంది జగదీష్, హబీబ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్, సమీ, డాక్టర్ రాఘవేందర్ గౌడ్, రఘు పాల్గొన్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-మరికల్



మరికల్ మండల కేంద్రంలో బుధవారం జామా మజీద్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, మరికల్ పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మండల అధ్యక్షులు వీరన్న, వై.వెంకట్రామారెడ్డి, జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, జై.మల్లయ్య, జి.గోవర్ధన్, నాయకులు రామకృష్ణారెడ్డి, ట్రైసన్ రాఘవేంద్ర, గోవర్ధన్, చెన్నయ్య పి.రామకృష్ణ, రవి గౌడ్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు

నవతెలంగాణ - మక్తల్



ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి.దీప ఎంపికైనట్లు డీఎస్ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జనవరి 23, 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఈనెల 21 నుంచి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో పాల్గొనున్నారు. ఈమె మక్తల్ మండల కేంద్రంలోని (జీపీ) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి.దీపను నారాయణపేట జిల్లా క్రీడల అధికారి డీఎస్ఓ వెంకటేష్ శెట్టి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాగనూరు, మక్తల్ మండలం ఎంఈఓలు, ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణ

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్ కో) సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిత సెంటర్లలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పించాలన్నారు. భవిత సెంటర్లలో వారానికి ఒకసారి ఫిజియోథెరపీ సేవలు అందిస్తారని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా



తక్కువ కాదని వారికి ప్రత్యేక మైనటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావంతులుగా మారుతారన్నారు.అంగ వైకల్యం కలిగిన ఎంతో మంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిర పడ్డారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనంతో పెంచి పెద్ద చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వారికి వచ్చే ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషించాలని సూచిం



చారు. గత ఆగస్టు 24న నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో 85 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన పరికరాలకు కొలతలు తీసుకుని ఎన్నో లక్షల విలువైన ఉపకరణాలను కలెక్టర్‌చే పంపిణీ చేశారు. కాలిపర్స్, వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సీపీ చైర్స్, ఎంఆర్ కిట్స్, రొలేటర్స్ దివ్యాంగులకు అందించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ భవిత సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ పంపిణీ చేసిన ఉపకరణాలను సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని, విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ రాజేందర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యా శాఖ అధికారి నాగార్జున రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి



- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్

నవతెలంగాణ - నారాయణపేట

ఆశా వర్కర్లకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ కనీస వేతనం రూ.18 వేలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 7గంటలకే ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ముందు చేరుకొని ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన ఇప్పటి వరకు ఆశలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కార్మిక వర్గంపై గత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలే, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా వ్యవహరించవద్దని హితవుపలికారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు రూ.18వేలు ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలమణి, గౌరమ్మ మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు నిర్ణయించి అమలు చేయాలని, ఏఎన్సి, పీఎన్సి తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్‌గా నిర్ణయించి అమలు చేయాలని తదితర న్యాయబద్ధమైన డిమాండ్ల గురించి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశ వర్కర్లకు కూడ పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందన్నారు. వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రజల భద్రతపై భరోసా కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్‌లో కేసులు లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా



కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేల చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్‌లకు కూడా ఇన్వెస్టిగేషన్ చేసేలా కేసులు అప్పగించాలని తెలిపారు. పోలీసు అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందజేస్తు సత్వరన్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సీసీటీవీలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ నూతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించా



రు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రిపీటెడ్‌గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పీడీయాక్ట్‌ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్‌లాల్, సైదులు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, రాజు, విజయ్, రమేష్, రాము, భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, కృష్ణం రాజు, సునిత, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని నర్సిరెడ్డి కూడలిలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు ఆలుగడ్డ కాంత్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ఆర్.శివారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించుటకు అన్ని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతో ఆమోదం పొందిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బిసి లకు 42శాతం రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్రంలో కల్పించడం సహసోపేత నిర్ణయమని, ఈ నిర్ణయంతో దేశంలోని అందరి చూపు తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్‌పై కేంద్ర ప్రభుత్వంను ఒప్పించి బిల్లు ఆమోదం పొందెందుకు బీజేపీ ఎంపీలు కృషి చేసి బీసీలపై ఉన్న తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం పై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిలకు బీసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం, ఏఎంసీ మాజీ చైర్మన్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బోయ శరణప్ప, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్.మల్లేష్, మాజీ కౌన్సిలర్లు మహేష్, సీనియర్ నాయకులు దొడ్డి కతలప్ప అలియాస్ కార్తీక్, గడ్డం వినోద్, లిఖి రఘు, నాయకులు పాల్గొన్నారు.

మరికల్ : మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్ ఆధ్వర్యంలో దత్తు నగర్ కాలనీ నుంచి 167వ జాతీయ రహదారి పెట్రోల్ బంక్, పలు వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. 42శాతం బీసీ, ఎస్సీ, వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, కార్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు ఇందిరా గాంధీ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల మాల వేసి





సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ 30ఏళ్ల నుంచి ఏ ప్రభుత్వం చేయని బీసీ, ఎస్సీ 42శాతం వర్గీకరణ అసెంబ్లీలో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ 30ఏళ్ల తర్వాత బీసీ, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయడం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మంగళ హారతులు పట్టాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మరికల్ మండల యూత్ అధ్యక్షులు కే.ఆంజనేయులు, వెంకట్రాంరెడ్డి, బి.వీరన్న, గొల్ల కృష్ణయ్య, సూర్య ప్రకాష్, జి.గోవర్ధన్, జై మల్లయ్య, కేడీఆర్, బొంత మొగులయ్య, పి.సత్యన్నా, పి.రఘు, కే.మహేష్, కాటప్పా, జనార్దన్, బంగారు శీను, దూల శీను, సత్యనారాయణ, ఉమ్మడి మహ బూబ్‌నగర్ 57 ఉపకులాల అధ్యక్షులు మాదాసి కురువ ఆశప్ప, పేట జిల్లా నాయకులు రాచాల భీమ రాజు, బండారి మల్లేష్, మాదారం కట్టప్ప, వెంకట్ రాములు, మండల పరిధిలోని వివిధ గ్రామాల పసుపుల, ఎలిగేండ్ల, ఇబ్రహీంపట్నం, మాధవరం, పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బైక్ ర్యాలీలో, పాలాభిషేకంలో కాంగ్రెస్ కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

నిరాశపర్చిన బడ్జెట్

- తె.వ్య.కా.స. జిల్లా కార్యదర్శి గోపాల్



నవతెలంగాణ - నారాయణపేట

2025-26కు సంబంధించి రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రూ.3 లక్షల 5 కోట్ల బడ్జెట్ తీవ్ర నిరాశను కలిగించిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఊసే లేదన్నారు. బడ్జెట్‌లో ఇళ్లకు ప్రభుత్వం నిర్మిస్తామన్న 4 లక్షల 50 వేల ఇళ్లకు 8 వేలకోట్లు కేటాయించడం ఏమాత్రం సరిపోదు. ప్రభుత్వ లెక్క ప్రకారం 22 వేల కోట్లు కేటాయిస్తేనే పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వ వాటగ పది శాతం నిధులు కేటాయించాలి. కాని ఉపాధికి నయా పైసా కుడా కేటాయించలేదని విమర్శించారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 47 మొబైల్ ఫోన్లు రికవరి



నవతెలంగాణ - నారాయణపేట

మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్‌లో కానీ ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 47 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన టెక్నాలజీ ఆధారంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 47 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, వాటి విలువ అందాజా రూ.7 లక్షలు ఉంటుందన్నారు. మొబైల్ దొంగతనం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలు ఎవరు పాత మొబైల్ ఫోన్లను కొనరాదని విజ్ఞప్తి చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని, నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉంటూ వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. మొత్తం 47 ఫోన్లను నూతన టెక్నాలజీ సాయంతో ఐటి కోర్ పోలీసులు ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందని అందుకు ఐటి కోర్ కానిస్టేబుల్ రమేష్‌ను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, సిఐలు శివ శంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్, సైదులు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లను ఆపాలని నిరసన



నవతెలంగాణ - క్రిష్ణా

మండల కేంద్రంలోని కృష్ణా రైల్వే స్టేషన్‌క్మేలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని మండల అఖిలపక్ష నాయకులు నల్ల బ్యాడ్జ్ ధరించి నిరసన తెలిపారు. బుధవారం కృష్ణా రైల్వే స్టేషన్ ఎదురుగా మండల అఖిలపక్ష నాయకులు కరోనా కన్నా ముందు కృష్ణా రైల్వే స్టేషన్‌లో ఆగుతున్న 8 ఎక్స్‌ప్రెస్ రైళ్లను కరోనా తర్వాత పునః ప్రారంభించలకపోవడంతో 2020 నుంచి పలు నిరసన, ధర్నా, ఉపవాస సత్యాగ్రహ కార్యక్రమతో నిరసన తెలుపుతూ వస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని అఖిలపక్ష నాయకుడు అమర్దీక్షిత్ వాపోయారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కృష్ణా రైల్వే జంక్షన్ సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. 2020 నుంచి ఇప్పటివరకు రద్దయిన 8 ఎక్స్‌ప్రెస్ రైళ్లను కృష్ణా రైల్వే స్టేషన్‌ల ఆపాలని, కృష్ణా రైల్వే స్టేషన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని నారాయణపేట జిల్లాలోనే అతి పెద్ద రైల్వే స్టేషనగా పేరుపొందిందని ఇక్కడ పర్యాటకులు వచ్చిపోతుంటారని తెలిపారు. ప్రస్తుతం కృష్ణా రైల్వే స్టేషన్ జంక్షన్‌గా ఏర్పాటు అయిందని కేవలం రైళ్లకు నీళ్లు నింపుకోవడానికి మాత్రమే స్టేషన్లో రైళ్ల ఆగుతున్నాయని, రద్దయిన రైళ్లతోపాటు నీళ్ల కొరకు ఆగుతున్న వాళకు కృష్ణ స్టేషన్ నుంచి టిక్కెట్లను ఇవ్వాలని మరియు కృష్ణ సికింద్రాబాద్ ప్యాసింజర్ ను ఉదయం సాయంత్రం నడపాలని జనరల్ మేనేజర్ కు విన్నపించుకున్నారు, స్టేషన్‌లో రైళ్ళను ఆపాలని రైల్వే అధికారులకు, మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోలేదని, వినతిపత్రం సహకారం కాకపోతే ముందు ముందు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ స్టేషన్‌లో పలు రైళ్లను ఆపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ మండలాకిల పక్ష నాయకులు రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

- ఎంఐఎం మండలం మాజీ అధ్యక్షులు అబ్దుల్ మునీర్

నవతెలంగాణ - ఊట్కూర్



ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని వీటి కోసం కృషి చేయాల్సిన అవసరం విద్యార్థులపై ఎంతైనా ఉందని హజ్ సొసైటీ జిల్లా మెంబర్ ఎంఐఎం మాజీ మండల అధ్యక్షులు అబ్దుల్ మునీర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని మిల్లతే ఇస్లామియా హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పదో తరగతి పరీక్షల నిమిత్తం పరీక్షల ప్యాడ్ స్కేల్ పెన్నులు విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్
- ద్విచక్ర వాహనంపై పర్యటించిన కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో సమర్థ వంతంగా అమలు చేసి, అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండ లంలోని పెద్దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రతి పనికి సంబంధించిన వర్క్ ప్రొఫైల్, ఖర్చు అంచ నాలు, నిర్వహణ విధానాలను అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామ పంచా యతీ కార్యాలయాన్ని సందర్శించి, ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రిజిస్టర్లు,వర్క్ ప్రొఫైల్ వివరాలు, పనుల నిర్వహణ తీరు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలనీ, ప్రతి పనికి సంబంధించిన వివ రాలు పూర్తిగా నమోదు చేయాలని, అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి జరుగుతున్న పనుల నుంచి పూర్త యిన పనుల వరకు అన్ని వివరాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను సమ ర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం, కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి నర్సరీని పరిశీలించారు. మొక్కల పెరుగుదల కోసం సరైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని, రోజూ నీరు పోసి సంరక్షించాలని సూచించారు. కంపోస్ట్ పిట్ పనులను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. గ్రామంలో డ్రైనేజ్ లీకేజీ సమస్యలపైనా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. పశువుల షెడ్‌ను పరిశీలించి, పశుసంవర్ధన ప్రమా ణాలు మెరుగుపర్చేందుకు ఆహారం, తాగునీరు, పరిశుభ్రత సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం మల్దకల్, అమరాయి గ్రామాలను సందర్శించి,అక్కడ జరుగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీ లించారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. కుర్వపల్లి గ్రామంలో నిర్మా ణంలో ఉన్న పౌల్ట్రీ షెడ్ల పనులను పరిశీలించి, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఆంజనేయ రెడ్డి, ఉమాదేవి, పంచాయతీ రాజ్ డి.ఈ కబీర్ దాస్, ఏపీఎం సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద..
సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని ఎస్పీ టీ. శ్రీనివాసరావు బుధవారం ప్రక టనలో తెలిపారు. జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యా ర్థులు రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీ టర్ల దూరంవరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచి ంచారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగి ంపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిస రాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసి వేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయ కులు పోలీసులకు సహకరించాలని సూచిం చారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిఘా నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

కలెక్టర్‌కు సన్మానం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మల్దకల్ మండలం పెదొడ్డి గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలి ంచడానికి వెళ్లిన కలెక్టర్ బీ. ఎం సంతోష్‌ను సీనియర్ నాయ కుడు, సీడ్ ఆర్గ నైజర్ కొరంబాయి పెద్దొడ్డి రాముడు పూలమాల, శాలువాతో సన్మానించారు.

ఆశావర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువపల్లయ్య



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట అసెంబ్లీ బడ్జెట్ సమావేశలు జరుగుతున్న నేపథ్యంలో ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రూ.18 వేల కనీస వేతనం అమలయ్యేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో బిల్లు ప్రవేశ పెట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు కలెక్టర్ కార్యాలయల ఎదుట ఉదయం నుండే జిల్లా అధికారుల విధులకు వెళ్లకుండా గేట్లను నిర్బదం చేసిన సందర్భంగా వారికీ మద్దతుగా బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆశాలకు గౌరవ వేతనం రూ.9,700 ఇచ్చిన ఘనత వారిది అన్నారు. మోసపూరితమైన మాటలు చెప్పి మేము అధికారంలోకి వస్తే మీకు రూ.18,000 జీతం ఇస్తామని మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన సీఎం మాట మార్చడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే ఇచ్చిన హామీ పకారం హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



గట్టు : మండలంలోని రాయ పురం గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద మంజూరైన రూ.15 లక్షల సీసీరోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. బుధవారం రాయపురం గ్రామంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామంలో విస్తీర్ణమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కారణంగా గ్రామం పారిశుద్ధ్యం ఉండి గ్రామాలు చాలా అందంగా మారుతాయని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యన్ని పాటించడం ద్వారా ఎలాంటి రోగాలు రాకుండా గ్రామం మంచి వాతా వరణంలో ఉంటాయన్నారు. గుత్తేదారు సకాలంలో నాణ్యంతో కూడిన రోడ్డు వేయాలని ఆదేశించారు. ఇప్పటికే మండలంలో మంజూరైన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఈ నెలాఖరులోపు అన్ని పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగస్వామి , మాజీ సింగల్ విండో అధ్యక్షులు రాముడు, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి , పాగుంటప్ప, పెద్ద వెంకటేష్ , జమ్మన్న , తిమ్మప్ప , నర్సింహులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ - ధరూర్

బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో జడ్పీ మాజీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సరితమ్మ ఆదేశాల మేరకు.. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ బిల్లులకు ఆమోదం తెలిపిన సీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కురువ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్, వెంకట్ రెడ్డి రంగస్వామి గౌడ్, పరశురాములు, పెద్ద సవరణ, భీంపురం రఘు, ర్యాలంపాడు లక్ష్మన్న, ప్రహ్లాద్, మార్లవీడు రాము, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ వెంకటస్వామి , వీ.వీ నరసిం హ్మ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు .. మంగళవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 6 గంటలకే ఆశా కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నాను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేని ఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్త యిన ఇప్పటివరకు ఆశాలకు ఇచ్చిన హామీలను అమ లు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. ధర్నా కార్యక్రమానికి రాకుండా ఆశా కార్యక ర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారని కార్మికవర్గంపై గత ప్రభుత్వం అనుసరించి నిరంకుశ విధానాలే, బీఆర్ఎస్ పార్టీ పతనానికి కారణమయ్యాయని, కాంగ్రెస్ పార్టీ ఆ విధంగా వ్యవహరించడం తగదని హితవు పలికారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ఆశా వర్కర్లకు రూ.18000 ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్క ర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ , సునీత మాట్లా డుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశాలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కు లు నిర్ణయించి వెంటనే అమలు చేయాలని ,



ఏఎన్‌సీ, పీఎన్‌సీ తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురిచేయవద్దని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ గా నిర్ణయించి అమలు చేయాలని తదితర న్యాయ బద్ధమైన డిమాండ్ల పై పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించు కోకపోవడం బాధాకరమని అన్నారు. ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకా శాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గుతుందని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ నర్సింగ రావుకు అందజేశారు. ఈ నెల 21 న పీహెచ్‌సీల ఎదుట జరిగే ధర్నాలకు 24 న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై హామీలు సాధించుకునే వరకు పోరాడ తామని భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ్మ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కాం తమ్మ , పద్మ , నాగ ప్రమీల, రేణుక , సునీత , అభేద, శ్వేత , జయలక్ష్మి , శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, వీవీ నరసింహ్మా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణం ,హమాలీ ,ట్రాన్స్ పోర్ట్ , బీడీ రంగం వంటి అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం, వలస కార్మికుల చట్టం రద్దవుతాయని రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులు నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు ప్రస్తుతం అందుతున్న పథకాలు కూడా రద్దు అవుతాయని అన్నారు అడ్డామీద హామాలిలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాడుతున్న ప్రభుత్వం పట్టించు కోవడంలేదని వారి సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయల



ఇస్తామని ఆటోనగర్ లు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు బీడీ కార్మికులకు 2014 కటాఫ్ తేదీని తొలగించి 4000 భృతి ఇస్తామని బీడీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నూతన కార్మిక చట్టాల ద్వారా కార్మిక హక్కులను కాల రాయాలని చూస్తున్నారని విమర్శించారు అందుకే హమాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని బీడీ కార్మికులకు జీవన భృతి కనీస వేతనాల జీవో విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మికులకు అడ్వైజరీ కమిటీని నియమించి బోర్డు నిధులను అర్హులైన కార్మికులకు ఖర్చు చేయా లని తదితర డిమాండ్లతో చేపడుతున్న ఈ మహా ధర్నా కార్యక్రమానికి జిల్లా నుంచి కార్మిక వర్గం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, హమాలీ సం ఘం ఉపాధ్యక్షుడు నరేష్, వీరేష్, నాయకులు రామాంజనేయులు, రామకృష్ణ, బద్రి పాల్గొన్నారు.

బిల్లులు ఆమోదం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ - గట్టు

ఎస్సీ, బీసీ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ, బీసీ బిల్లులను ఏకతాటిగా అసెంబ్లీలో వాదోపవాదాలు చేసి అందరకు సమకూలిత న్యాయం జరిగే విధంగా రెండు బిల్లులను ప్రవేశపెట్టి తీర్మానం ఆమోదముద్ర వేయించిన ఘనత నవయుగ ప్రజాపాలన ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. బుధవారం మాజీ గట్టు సర్పంచ్ సారబ్బాయి ఎస్ కృష్ణ మాచర్ల గ్రామం చెందిన జీ. వెంకట్ స్వామి గౌడ్ గట్టు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ భాష ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో బీసీ,ఎస్సీ బిల్లులకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి కి జిల్లా చైర్పర్సన్ సరిత తిరుపతయ్య కిధన్యవాదాలు తెలిపారు. గట్టు మండలం హెడ్ క్వార్టర్, బస్టాండ్‌లో బాణా సంచాలను కాల్చి మిఠా యిలు పంచిపెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగు తుందని పలువురు నాయకులు అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు తగిన ప్రధాన చేయాలని బిల్లును ఆమోదం చేయడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి, గద్వాల ఇన్‌చార్జ్ సరిత తిరుపతయ్యకి గద్వాల నియోజకవర్గం ప్రజలు, నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ బజారి , కృష్ణారెడ్డి వై హనుమంతు , కొర్లఖాన్‌దొడ్డి టివసంత్ కుమార్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత

నవతెలంగాణ - గట్టు

మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామంలో గర్భిణులకు పౌష్టిక ఆహారాన్ని గర్భిణులకు హెచ్చి హిమోగ్లోబిన్ తక్కువ ఉండడం చేత వారికి వైద్య పరీక్షలు చేసి ఆరు నెలలపాటు ఉచితంగా భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ తరు పున వారికి ఆరు నెలల పాటు పౌష్టికాహారాన్ని అందించాలని ఖర్జూర, పల్లి కట్టలు, దాదాపు 20 రకాల గింజలతో తయారైన పంచామృతాన్ని అంద జేశారు. అంగన్వాడీ సెంటర్లలో వయసుకు తగ్గ బరువు తక్కువ ఉన్న పిల్ల లను గుర్తించి వారికి ప్రత్యేకమైన ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ఎం శాలమ్మా, అంగన్వాడీ టీచర్లు ఇందిరమ్మ, విజయలక్ష్మీ, సీ ఓ హాలీంపాషా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజనేయులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బుధవారం తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క 3,04,965 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీలకు కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ. ఆంజ నేయులు అన్నారు. కొన్ని రంగాలకు సరైన కేటాయింపులు జరిగిన, ఎస్సీ, ఎస్టీ ల కన్న అధికంగా జనాభా ఉన్న బీసీలకు కేవలం రూ.11వేల కోట్లు ఇవ్వడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం అన్నారు. రాష్ట్రంలో ఇంకా మిగిలి ఉన్న రైతు రుణమాఫీ రెండు లక్షల పైనున్న మాఫీకి బడ్జెట్లో ఉసేలేదదని, యూత్ పాలసి నిరుద్యోగ భృతికై బడ్జెట్లో కేటాయింపులు లేవని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపునకు నిధులు కేటాయింపులు లేవని అన్నారు. గట్టు ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించలేదని , ర్యాలంపాడు ప్రాజెక్టు మరమ్మతులకు నిధుల ప్రస్తావన లేదన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టినా కొన్ని రంగాలకు సరైన న్యాయం చేయలేకపోయారని అన్నారు.

జానంపేట పీ.హెచ్.సీని..
ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ -మహబూబ్ నగర్(మూసా పేట)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర ఆదేశించారు. బుధవారం మూసాపేట మండలం జానం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఓ.పి.విభాగం లో ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్ ల వివరాలు తెలుసుకున్నారు. ఓ.పి.లో ఎటువంటి రకాల కేసులు వస్తున్నాయి తెలుసు కున్నారు. వేసవి లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడ దెబ్బకు తగిన చికిత్స అందించాలని,వేసవి లో జాగ్రత్తలు పై రోగులకు అవగాహన కలిగించాలని సూచించారు. ఇన్ పేషంట్ వార్డ్, ల్యాబ్, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్,ప్రసూతి తదితర విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రిలో డెలివరీల గురించి తెలుసుకున్నారు.మార్చి నెలలో ఇప్పటి వరకు 10 డెలివరీలు చేసినట్లు తెలిపారు.హై రిస్క్ కేసులు ఉన్నాయా తెలుసుకున్నారు.ప్రతి నెల గర్భిణీల జాబితా ప్రకారం వారికి చెకప్ లు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.మెడికల్ ఆఫీసర్ షబానా తదితరులు ఉన్నారు.



ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- వ్య.కా. స జిల్లా కార్యదర్శి జీ.రాజు



నవతెలంగాణ- అలంపూర్

అలంపూర్ మండల పరిధిలోని కాశీపురం, సింగవరం గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు డిమాండ్ చేశారు. బుధవారం అలంపూర్ మండల పరిధిలోని కాశీపురం, సింగవరం గ్రామాలలో ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యల పై సర్వే నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.రాజు మాట్లాడుతూ అలంపూర్ నుండి కాశీపురం వరకు రోడ్డు వేయాలని, వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారయిందని, ప్రాణాపాయ స్థితిలో ప్రయాణం చేయాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాశీపురం నుండి టీజీ వెంకటేష్ కంపెనీ వరకు రోడ్డు వేయాలని, గ్రామానికి చాలా కాలం నుండి బస్సు రాకపోవడం వల్ల పాఠశాలలు, కళాశాల విద్యార్థులు చదువు కోవడం కోసం మండల కేంద్రానికి రావడానికి ఇబ్బం దులు పడుతున్నారని, బస్సు సౌకర్యం లేక విద్యా ర్థులు చదువు దూరమయ్యారన్నారు. తక్షణం బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాశీపురం గ్రామంలో అంతర్గత రోడ్లు వేయాలని, ఒకటవ వార్డులో ఐదు లక్షల రూపాయలతో వేసిన రోడ్డు పూర్తిస్థాయిలో వేయలేదని అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుత న్నారని, ఇళ్ల స్థలాల కోసం, స్మశానం కోసం సర్వే నెంబర్ 8లో ఉన్న 160 ఎకరాల మాన్యం భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలు వంద ఉన్నాయని, వారికి తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ప్రభుత్వం ఇస్తున్న 12 వేల రూపాయలు ప్రతి ఉపాధి కూలికి ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన గ్యాస్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లో జమ కావడం లేదని గ్యాస్ సబ్సిడీ రాక అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. మట్టి మిద్దెలు ఉన్న కుటుంబాలు 100 ఉన్నాయని, ఇందిరమ్మ కమిటీల పేరుతో వేసిన కాంగ్రెస్ పార్టీ కమిటీల వారికే ఇంది రమ్మ ఇండ్లు వచ్చే అవకాశం ఉందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రాజకీ యాలకు అతీతంగా లంచాలకు, పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా నిజమైన లబ్దిదారులకు అందించాలని అన్నారు. రెండు లక్షల రూపాయలు అప్పు ఉన్న రైతులకు రుణమాఫీ ఇంకా కాలేదని, రైతు భరోసా డబ్బులు పూర్తిస్థాయిలో రైతుల ఖాతా లలో జమ కాలేదన్నారు. కాశీపురం గ్రామం నుంచి జెడ్పీటీసీ, ఎంపీపీ పనిచేసిన గ్రామ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతుల పొలాలలో విద్యుత్ స్తంభాలు నేలకు ఒరి గాయని, 10వ వార్డులో ఇంటి మిద్దెలపై మెయిన్ లైన్ కరెంటు తీగలు వేలాడుతూ ఉన్నాయని, ప్రమాదం జరిగే అవకాశం ఉన్న విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. సింగవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఒక్కరికీ కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 1రూ.2వేలు రాలేదని, ఉపాధి హామీ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధి పెండింగ్ బిల్లును చెల్లించాలని, కాశీపురం సింగవరం గ్రామాలలో ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, లేనియెడల ప్రజలను సమీకరించి ఆందోళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం కాశీపురం గ్రామ కమిటీని జిల్లా కార్యదర్శి జి.రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తిరుపాలు, కార్యదర్శిగా వెంకట్, కమి టీ సభ్యులు అజయ్ కుమార్, అభిమన్యుడు, రామ కృష్ణ, దేవమ్మ నరసమ్మ, రాములమ్మ, ఆదిలక్ష్మి, సావి త్రమ్మ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు జయన్న, నరసింహ, కాశీపురం ఫీల్డ్ అసిస్టెంట్ మియా, సింగవరం గ్రామ సీనియర్ మేటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని చిన్నోనిపల్లి గ్రామానికి చెందిన బోయ ఈరన్న 20 రోజుల క్రిందట చాగదోన నుంచి చిన్నోనిపల్లి ఆర్ ఆర్ సెంటర్ వచ్చే దారిలో బైక్ మీద నుంచి కిందపడటంతో ప్రమాదానికి గురై తలకు బలమైన గాయమైంది. హుటాహుటీన కుటుంబ సభ్యులు కర్నూల్ ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం అందించారు. ఈరన్న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విష యం తెలు సుకొని మా జీ ఎంపీపీ విజయకుమార్ ఆయన్ని పరామర్శి ంచారు. మాజీఎంపీపీ వెంట మాజీ సర్పంచు చాగదొన శంకరన్న, చిన్నో నిపల్లి నరసింహులు, జయరామ్ గౌడ్, అనిమిరెడ్డ్, నరసి ంహారెడ్డి, రత్నం, తిమ్మప్ప, రమేష్ పాల్గొన్నారు.



భౌతిక కాయానికి నివాళి..

మండలం చాగదోన గ్రామానికి చెందిన పూజారి లక్ష్మణ స్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని ఆయన స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూల మాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంత నాయుడు ,నూర్ పాషా,రాజు నాయుడు, బాబు, నాగరాజు, రంగ స్వామి, మన్సూర్ అలి, వీరేష్, నల్లగట్టు రాముడు పాల్గొన్నారు.